జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 30 నవంబర్ 2025 పేజీలు : 14




2 లో..



బీజేపీలోకి భారీగా చేరికలు

# నామినేషన్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

## మొదటి విడత నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



నల్గొండ నవంబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

అభ్యర్థులు నామినేషన్ వేసే సమయంలో బ్యాంకు ఖాతా, కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించని పక్షంలో నామినేషన్ల పరిశీలన సమయం వరకు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె తిప్పర్తి మండలంలో తిప్పర్తి, మామిడాల, పజ్జూరు గ్రామ పంచాయతీలలో మొదటి విడత నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు వచ్చిన నామినేషన్లు, అభ్యర్థులకు సమస్యలు ఎదురైతే హెల్ప్ డెస్క్ ద్వారా సూచిస్తున్న వివరాలు, తదితరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఒక అభ్యర్థి ఎన్ని సెట్లు నామినేషన్ వేస్తున్నారో వాటిని భద్రపరచాలని, అభ్యర్థులకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాలన్నారు. వచ్చిన నామినేషన్లన్నిటిని టీ– పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులు నామినేషన్... మిగతా 2లో

# గిరిజన తండాలలో ఏకగ్రీవం కోసం తంటాలు

- గ్రామపంచాయతీ, దేవాలయాలకు భూములు, డబ్బులుఇవ్వడానికి ఒప్పందాలు
- చిన్న చిన్న తండాలు గ్రామపంచాయతీలు కావడం, స్థలాలు లేకపోవడం వల్ల తంటాలు



సంస్థాన్ నారాయణపురం,

నవంబర్ 29, (ప్రజాజ్యోతి) : గిరిజన తండాలలో సర్పంచ్ పదవులను ఏకగ్రీవం చేయడానికి పలువురు నాయకులు తంటాలు పడుతున్నట్టు తెలుస్తుంది. చిన్నచిన్న గిరిజన తండాలను గత ప్రభుత్వం గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో ఆదాయం లేక ఆ తండాలు నానా అవస్థలు పడుతున్నాయి. గత సర్పంచులు పాలకవర్గాలు ఏమాత్రం ఆదాయం లేని తండాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పలు గిరిజన తండాలలో సర్పంచ్ పదవులను ఏకగ్రీవం చేయడానికి గిరిజన నాయకులు ఒప్పందాలు చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది. సంస్థాన్ నారాయణపురం మండలంలో 14 గిరిజన తండాలు ఉన్నాయి. అందులో రెండు, మూడు తండాలు మినహా మిగతా తండా లన్నీ చిన్న చిన్న గ్రామపంచాయతీలుగా ... మిగతా 2లో




2



# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి

- ఎన్నికలలో ఏ చిన్న నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

# రాష్ట్ర కబడి క్రీడలకు ఆలేరు విద్యార్థినీలు

సీనియర్ బాలికల కబడ్డీ సెలక్షన్ లో భార్గవి, రేచల్ ,అక్షిత కబడ్డీ క్రీడలకు ఎంపిక

ఆలేరు నవంబర్ 29 ప్రజా జ్యోతి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థినిలు భార్గవి, అక్షిత, రీచల్ ప్రతిభ ఆధారంగా రాష్ట్ర కబడ్డీ క్రీడలకు ఎంపికైనారు. ఈ క్రీడలను ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఇంచార్జి ప్రజల ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, అభినందించారు. వీరు డిసెంబర్ నెలలో నల్గొండ కరీంనగర్ జిల్లాలో జరుగు రాష్ట్ర క్రీడలలో పాల్గొంటారు.

# ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సమాచార శాఖ ఉద్యోగులు కీలక పాత్ర



వార్త 2లో

# గిరిజన తండాలలో ఏకగ్రీవం కోసం తంటాలు

### గ్రామపంచాయతీ, దేవాలయాలకు భూములు, డబ్బులు ఇవ్వడానికి ఒప్పందాలు

### చిన్న చిన్న తండాలు గ్రామపంచాయతీలు కావడం, స్థలాలు లేకపోవడం వల్ల తంటాలు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటయ్యాయి. గతంలో రాచకొండ తప్ప మిగతా తండాలన్నీ ఇతర గ్రామపంచాయతీలలో విలీనంగా ఉండేవి. గత ప్రభుత్వంలో కేసీఆర్ 500 జనాభా ఉన్న తండాలన్నింటిని ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారు. వీటన్నింటికీ ట్రాక్టర్లు, నీళ్ల ట్యాంకర్లను ఉక్కుల లో రుణాల ద్వారా కొనిపించారు. దీనితో గ్రామానికి వచ్చే ప్రభుత్వ ఆదాయం అంతా ట్రాక్టర్లకు లోన్లు కట్టడానికి సరిపోయేవి. గ్రామాలలో పనిచేసే సిబ్బందికి వేతనాలు చెల్లించే పరిస్థితి కూడా లేకపోయింది. ఇంటి, నల్ల పన్నులు పెంచే పరిస్థితులు సరిగా ఉండేవి కావు. దీనితో గిరిజన గ్రామపంచాయతీలన్నీ ఆర్థికంగా చితికిపోయాయి. గత సర్పంచులు పలువురు ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకున్న కొందరు గిరిజన నాయకులు గ్రామపంచాయతీలను ఏకగ్రీవం చేస్తే ప్రభుత్వం నుంచి కొంత నగదు ప్రోత్సాహకం రావడంతో పాటు, సర్పంచులుగా ఏకగ్రీవం అయ్యే వ్యక్తులు గ్రామపంచాయతీకి కొంత భూమిని మరికొంత నగదును చెల్లించేటట్లుగా ఒప్పందాలు చేస్తున్నారు. అందులో భాగంగా కడప గండి తండా, మర్రిబాయ్ తండా, గంగ మూల తండా లతోపాటు పలు గిరిజన తండాలలో ఏకగ్రీవంగా సర్పంచ్లను చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. గ్రామపంచాయతీకి మూడు, నాలుగు గుంటల చొప్పున భూమిని ఇవ్వడంతోపాటు ఐదు నుంచి పది లక్షల మధ్య డబ్బులు గ్రామానికి ఇవ్వడానికి చర్చలు జరుగుతున్నట్లుగా తెలుస్తుంది. కొన్ని తండాలలో దేవాలయానికి భూమిని, మరికొన్ని తండాలలో గ్రామపంచాయతీకి భూములను కేటాయిస్తామని కొందరు ముందుకు వస్తున్నట్లుగా తెలుస్తుంది. ఏకగ్రీవం చేయాలనుకున్న కొన్ని తండాలలో కొందరు రాజకీయ నాయకులు తమ ఖర్చులకు ప్రత్యేకంగా కొంత నగదు ఇవ్వాలని, లేదంటే ఎన్నికల నిర్వహించాలని కోరుతున్నట్లుగా తెలుస్తుంది. నామినేషన్లు వేసే రోజు నాటికి కొన్ని తండాలలో ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశాలు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది.

# నామినేషన్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో కుల ధ్రువీకరణపత్రాలు సమర్పించ లేకపోతే డిక్లరేషన్ ఫామ్ లో గెజిటెడ్ సంతకంతో సమర్పించి, కరెంట్ అకౌంట్ లేనట్లైతే పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్ ఇచ్చి నామినేషన్ల పరిశీలన లోపు ధ్రువీకరణ, బ్యాంక్ అకౌంట్ పత్రాలును అందజేయాలని చెప్పారు. మొదటి విడత నామినేషన్ల సమర్పణకు శనివారం చివరి రోజైనందున ఐదు గంటల వరకు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారికి మాత్రమే అనుమతి ఇచ్చి నామినేషన్లు తీసుకోవాలని చెప్పారు. ఐదు గంటల తర్వాత అందరూ 100 మీటర్ల దూరంలో ఉండే విధంగా పోలీసులు గ్రామపంచాయతీ ముందు భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘర్షణలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు, తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో సుధాకర్, ఆర్ ఐ. ధ్రువ అర్జున, కృష్ణ తదితరులు, ఉన్నారు.



# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి

### ఎన్నికలలో ఏ చిన్న నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### దండంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలన

**నల్గొండ నవంబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికలలో ఏ చిన్న నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె నల్లగొండ మండలంలోని దండంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండేలా అన్ని చర్యలు



తీసుకోవడం జరిగిందని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ దాఖలు చేసుకునే విధంగా అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. ఏ ఫారం తప్పు లేకుండా పూర్తి చేయాలన్నారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణకు శనివారం చివరి గడువు అయినందున 5 గంటల లోపు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారికి అనుమతి ఇవ్వాలన్నారు. ఐదు గంటల తర్వాత ఎలాంటి నామినేషన్లనుమతించవద్దని, నామినేషన్ల సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఎంపీడీవో యాకూబ్ నాయక్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# బీజేపీలోకి భారీగా చేరికలు

### సర్పంచ్ అభ్యర్థిగా సాగర్ల శివరావు ఏకగ్రీవ ఎంపిక

**చిలుకూరు నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**

చిలుకూరు మండలం ఆర్లెగూడెం గ్రామం నుండి రేషన్ డీలర్ల జిల్లా ఉపాధ్యక్షులు సాగర్ల శివరావు మరియు ఆయన అనుచరులు బీజేపీలో చేరారని మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ తెలిపారు. ప్రధానమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నాయని, ఆ పథకాల్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లేందుకు బీజేపీని బలోపేతం చేయాలని శివరావు పార్టీ చేరిక సందర్భంగా పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ ఆయనకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం మాట్లాడుతూ ఆర్లెగూడెం గ్రామపంచాయతీ బీజేపీ సర్పంచ్ అభ్యర్థిగా మామిడి నాగయ్య శివరావు పేరును ప్రతిపాదించగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించిందనీ అన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ తిపిరిశెట్టి బసవయ్య మాట్లాడుతూ, శివరావును అధిక మెజారిటీతో గెలిపించి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామానికి, ప్రజలకు మరింత చేరువ చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ముదిరాజ్ హక్కుల రాష్ట్ర సాధన కమిటీ ఉపాధ్యక్షులుగా శివరావు పోరాట స్ఫూర్తి కలిగిన నాయకుడు అని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బత్తిని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కొండా శ్రీను, రామినేని నరసింహ వర్మ, మండల కోశాధికారి మునుగంటి నాగాచారి, బేతవోలు శాఖ అధ్యక్షుడు బుడిగ సురేష్, సాగర్ల సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సమాచార శాఖ ఉద్యోగులు కీలక పాత్ర

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### పదవీ విరమణ పొందుతున్న సమాచార శాఖ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ను తన ఛాంబర్ లో శాలువాతో సన్మానించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ నవంబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి ):**

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సమాచార శాఖ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తారని సమాచార శాఖ సహాయ సంచాలకు యు. వెంకటేశ్వర్లు అన్నారు. సమాచార శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి పదవీ విరమణ పొందుతున్న జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చిట్టి మల్ల శ్రీనివాస్ పదవీ విరమణ సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ సమాచార శాఖలో చిత్ర ప్రదర్శన ద్వారా ప్రజలను చైతన్యం కల్పించిన సమయం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమల్లోకి వచ్చిన ప్రస్తుత కాలము వరకు వివిధ దశలలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి తన వంతు కృషిచేసిన సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ను అభినందించారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సూర్యపేట జిల్లా ఉపకార నిర్వాహక సమాచార ఇంజనీరు మల్లేశం, మల్టీజోన్ -2 సూపరింటిండెంట్ ఖాజా మోహియుద్దిన్, విశ్రాంత డిపిఆర్ఓ పివి రావు, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారి నల్గొండ, సూర్యపేట ఉపకార నిర్వాహక సమాచార ఇంజనీర్ కార్యాలయ సిబ్బంది, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, మీడియా ప్రతినిధులు పదవీ విరమణ పొందుతున్న శ్రీనివాసులు ను శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.



# కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాదిగ లాయర్స్ ఫెడరేషన్





కోదాడ టౌన్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలో ఇటీవల అనుమానస్పదంగా మృతి చెందిన కర్ల రాజేష్ కుటుంబాన్ని జాతీయ మాదిగ లాయర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు భైరపాక జయకర్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం మాదిగ, లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల వీరేష్ కుమార్ పరామర్శించారు. కర్ల రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజేష్ తల్లి లలితతో మాట్లాడి రాజేష్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో కర్ల రాజేష్ మృతిపట్ల రాజేష్ కుటుంబ సభ్యులతో వివరాలను అడిగి తెలుసుకున్నామని, రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు మాదిగ లాయర్స్ అందరూ రాజేష్ కుటుంబానికి అండగా నిలిచి వారి తరఫున న్యాయం జరిగేంత వరకు పోరాడతామని ఈ సందర్భంగా తెలిపారు. రాజేష్ మృతికి కారణమైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాదిగ లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి డప్పు మల్లయ్య, దావీదు, మోష, విశ్వనాథ్, కాశెట్టి కుమార్, సిద్ధు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి రాజు మాదిగ, యలమర్తి రాము మాదిగ, కొండపల్లి ఆంజనేయులు,వడ్డేపల్లి కోటేష్, ఏపూరి సత్యరాజు,కుక్కల కృష్ణ , బచ్చలకూరి వెంకన్న, మేరిగా రామారావు, సోమపంగు సురేష్, జంగంపల్లి శ్రీను, పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి: చండూర్ ఆర్డీవో శ్రీదేవి

నాంపల్లి, నవంబర్,29(ప్రజా జ్యోతి):గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించే ఎన్నికలను ఎలాంటి అవకతవకలు లేకుండా సజావుగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని చండూర్ ఆర్డీవో శ్రీదేవి పేర్కొన్నారు. డిసెంబర్ 11న జరిగే గ్రామపంచాయతీ పోలింగ్ ఎన్నికలపై శనివారము మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రిసైడింగ్



అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీదేవి శిక్షణను పర్యవేక్షించి, మాట్లాడారు. పోలీస్ స్టేషన్లో ఎన్నికల నిర్వహణ, సమగ్రత, ఓటింగ్ విధానాలపై అధికారులకు, సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాలని, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని ఆమె కోరారు. మర్రిగూడ, నాంపల్లి మండలాల్లో ఎలక్షన్ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్ శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎంపీడీవో మునయ్య, నాంపల్లి ఎంపీడీవో రామకృష్ణ శర్మ, తహసీల్దార్లు గూగులోతు దేవా సింగ్, జక్కర్తి శ్రీనివాస్, ప్రిసైడింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ యూనివర్సిటీలో దీక్ష దివాస్ - విద్యార్థి విప్లవ జ్యోతి

### – ప్రత్యేక అతిథి : మాజీ ఎమ్మెల్యే, ఉద్యమ కిరటం డా. గాదరి కిషోర్ కుమార్



నార్కట్ పల్లి, నవంబర్ 29( ప్రజా జ్యోతి)

: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి అది బీజం వేసిన దీక్షా దివాస్ సందర్భంగా, నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో కేసీఆర్ చేసిన పోరాటం స్పందించుకున్నారు. ఉస్మానియా ఎంజి యూనివర్సిటీ విద్యార్థుల యొక్క త్యాగాలు, త్యాగాల కోసం చేసిన చెమట బిందువులు విద్యార్థులకు తెలిపారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆకాంక్షలను దెబ్బతీస్తుందని, తిరిగి తెలంగాణ జాతిపిత కెసిఆర్ ని ముఖ్యమంత్రి చేయడం వరకు విద్యార్థుల ఉద్యమ ఆగకూడదని పిలుపునిచ్చారు. విద్యార్థులే ప్రతి విప్లవానికి మూలం అని మార్పు కోసం మీ యొక్క అడుగు చాలు తెలంగాణ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగటి మల్లికార్జునరెడ్డి, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు పగడాల సతీష్, వి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి నాగార్జున, ఎంజి యూనివర్సిటీ బీఆర్ఎస్వీ అధ్యక్షులు వాడపల్లి నవీన్, ఆస్ట్రేలియా యూత్ ప్రెసిడెంట్ వినయ్ సన్నీ, రాష్ట్ర నాయకులు గాదశివ, రంజిత్, పోలగాని శివ, సుధీర్, శేఖర్, అవినాష్, ఇమ్రాన్, కళ్యాణ్, పాల్గొన్నారు.

# స్వగ్రామ సేవకే ఎస్సై వీఆర్ఎస్ ..సర్పంచ్ పోటీకి సిద్ధం

### ఉద్యోగం వదిలి ఊరిపాలన వైపు కోదాడ టౌన్ ఎస్సై కీలక నిర్ణయం

### ఇంకా 5 నెలల సర్వీస్ ఉన్నా సర్పంచ్ కోసం ఎస్సై ఉద్యోగానికి రాజీనామా

### స్వగ్రామానికే సేవ ధ్యేయం ఎస్సై వీడ్కోలు చెప్పిన ఖాకీ

### సేవ కోసం ఉద్యోగం త్యాగం గుడిబండ సర్పంచ్ పదవికి ఎస్సై బరిలో

కోదాడ టౌన్,నవంబర్ 29 (ప్రజా జ్యోతి):

స్వగ్రామ ప్రజల సేవకే ప్రాధాన్యం ఇస్తూ కోదాడ టౌన్ ఎస్సై పులి వెంకటేశ్వర్లు తీసుకున్న కీలక నిర్ణయం చర్చనీయాంశమైంది. ఇంకా ఐదు నెలలే సర్వీస్ మిగిలి ఉండగానే గుడిబండ గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు ఆయన స్వచ్ఛంద విరమణ (వీఆర్ఎస్) కు అర్జీ సమర్పించారు.పుట్టి పెరిగిన ఊరిని ముందుకు తీసుకెళ్లడం, గ్రామీణ సమస్యలను పరిష్కరించడం నా జీవిత ధ్యేయం. ప్రజలకు మరింత చేరువ కావాలన్న ఆలోచనతోనే సర్పంచ్ పదవికి పోటీ చేయాలని నిర్ణయించుకున్నాను అని వెంకటేశ్వర్లు తెలిపారు.ఆయన నిర్ణయాన్ని పోలీసులు ఉన్నతాధికారులు ప్రశంసించారు. గ్రామ పెద్దలు, యువత ఆయన ముందడుగుకు మద్దతు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు.స్వగ్రామ అభివృద్ధికి 'ఉద్యోగం కంటే సేవే గొప్పది' అని నిలబెట్టిన ఎస్సై వెంకటేశ్వర్ల నిర్ణయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



# ఘనంగా హనుమాన్ మహా గాయత్రి హెూమం

కొండమల్లేపల్లి, నవంబర్ 29,(ప్రజాజ్యోతి):

మల్లేపల్లి పట్టణ కేంద్రంలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం నిర్వహించిన శ్రీ హనుమాన్ మహా గాయత్రి హెూమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు గణేష్ శర్మ ఆధ్వర్యంలో, మద్దిమడుగు పీఠాధిపతి శ్రీ కేతావత్ జయరాం గురుస్వామి పర్యవేక్షణలో నవగ్రహ పూజ, ఆంజనేయ స్వామికి అభిషేకం, శ్రీ హనుమాన్ గాయత్రి హెూమం, మహా పడిపూజలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ%-%ఎస్టీ కమిషన్ మెంబర్ నేనావత్ రాంబాబు నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్ నాయక్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్ పాల్గొని స్వామివారి దైవారాధనను తిలకించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "దైవచింతనలు మానసిక ప్రశాంతతనిస్తాయి. శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి" అని ఆకాంక్షించారు.కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు రాయప్రోలు మురళి శర్మ, గురుస్వాములు మహేశ్వరం శివయ్యచారి, బత్తుల పరమేష్, భూతరాజు ఆంజనేయులు, బోయిని కృష్ణయ్య, పాక అనిల్ కుమార్, బోయిని శేఖర్, నేతల యాదయ్య, నేతల్ల వెంకట్ నర్సు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హనుమాన్ దీక్ష స్వాములు, గ్రామస్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి : జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య

గుండాల, నవంబర్ 29 (ప్రజా జ్యోతి) :



మండల బిజెపి అధ్యక్షులు పింగళి విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు ఆయా గ్రామాలలో సర్పంచులుగా, వార్డు సభ్యులుగా పోటీ చేయాలని నిర్ణయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కమిటీ కృష్ణ అన్ని గ్రామ పంచాయతీ స్థానాలలో సర్పంచులకు, వార్డు మెంబర్ల స్థానాలలో పోటీ చేయాలని నాయకులు దిశా నిర్దేశం చేశారని తెలిపారు, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య మాట్లాడుతూ.. అవకాశం వచ్చిన ప్రతి ఎన్నికను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవాలని, ప్రతి కార్యకర్త పార్టీ కోసం పార్టీలో పోటీ చేసిన అభ్యర్థుల కోసం అహర్నిశలు కష్టపడి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు, మండల కేంద్రంలో ఆత్మ నిర్భర్ అభియాన్ భారత్ కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు, ఆత్మనిర్భర్ భారత్ జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. స్వదేశీ వస్తువులను మాత్రమే వాడాలని, విదేశీ వస్తువులను వీడాలని, ప్రతి ఒక్కరు ప్రతి ఇంట్లో స్వదేశీ వస్తువులను మాత్రమే వాడడం వల్ల మన భారతదేశ పౌరుల ఆర్థిక స్థితిగతులు మెరుగు పడతాయని, అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు ఉపాధి కలుగుతుందన్న అటువైపు అడుగులెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ తోటకూరి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వెంపటి సురేష్, బుక్క చంద్రశేఖర్, మేకిన్ ఇండియా కార్యక్రమం మండల కన్వీనర్ జక్కుల రామచంద్ర యాదవ్, కార్యదర్శి పంజాల బాలరాజు కుక్కల కృష్ణ, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు యామగాని బాలయ్య, కాలి శీను, కొరారి రుద్రయ్య, నరేష్, గార్లపాటి రంగారెడ్డి, కంచెర్ల నవీన్ రెడ్డి, మాజీ జనరల్ సెక్రెటరీ గంగాపురం రమేష్, కొమ్మాయిపల్లి బూత్ అధ్యక్షులు తాండ్ర యాదగిరి, బీజేవైఎం అధ్యక్షులు సింగారం సోమరాజు, ఎర్రగొల్ల నరసింహ, లగ్గాని యాదగిరి, లగ్గాని యాదగిరి, అండెం మల్లారెడ్డి, ఎలిమినేటి ఎల్లయ్య, ఆంజనేయులు, దయాకర్, ఆవుల సాయి తేజ, కోడెల రవి, రాములు, గంగాపురం తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీఎస్పీ ని కలిసిన కోదాడ లారీ అసోసియేషన్ నాయకులు

లారీ యజమానులకు సహకరించండి





కోదాడ టౌన్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి):

లారీ యజమానులకు సహకరించాలని కోరుతూ కోదాడకు నూతనంగా వచ్చిన డీఎస్పీ శ్రీనివాసరెడ్డిని శనివారం పలువురు లారీ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువా, పూల బోకేతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న పన్నులతో రవాణా రంగం మోయలేని భారంగా మారిందని దీనికి తోడు పోలీస్ చలానాలతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని వారి దృష్టికి తీసుకువెళ్లారు. చట్టపరంగా లారీ యజమానులకు ఎటువంటి నష్టం జరగకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్, సిగ్నల్ లైట్స్, ఎక్కడపడితే అక్కడ లారీలు పార్కింగ్ చేయకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య, మాజీ అధ్యక్షులు కనగల నాగేశ్వరరావు, రఫీ, కాశయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి



ఎన్ పహాడ్, మండలం నవంబర్ 29(ప్రజా జ్యోతి):

బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసిల్దార్ దరావత్ లాలు నాయక్,ఎస్ఐ కస్తాల గోపికృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందరోజుల బాల్య వివాహ నిరోధక కార్యాచరణలో భాగంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ,మండల కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ ఒగ్గు సోమన్న ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ బాల్యం అమూల్యమైనదని, బాల్యవివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వలన జీవితాంతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం బాలికల అభ్యాసాన్ని ప్రోత్సహిస్తూ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందుబాటులోకి తెచ్చిందని గుర్తు చేశారు. 2030 నాటికి బాల్యవివాహాలు లేని దేశంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. పిల్లలు అంకితభావం, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు సైతం బాలికలను ప్రోత్సహించాలని సూచించారు. ఒగ్గు సోమన్న మాట్లాడుతూ బాల్య వివాహాలపై సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ లైన్ ఫ్రీ నెంబర్ 1098 కు లేదా డయల్ 100 కు తెలపాలని కోరారు. అనంతరం విద్యార్థులచే బాల్యవివాహాల నిర్మూలన పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, రఫియా బేగం, సంధ్యారాణి, పద్మ, విజయ కుమారి, పావని, వెంకటేశ్వర్లు, మహబూబా అలీ, సుదర్శన్, మల్లికార్జున్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ఓటు.. మొదటి పోటీ ..స్థానిక ఎన్నికల బరిలో యువతి

ఓటు హక్కు వచ్చిన వెంటనే నాయకత్వం వైపు అడుగు

తుంగతుర్తి, నవంబర్ 29,(ప్రజా జ్యోతి):



స్థానిక ఎన్నికల వేళ గ్రామ రాజకీయం కొత్త ఊపందుకుంది. మొట్టమొదటిసారి ఓటు హక్కు పొందిన యువతి ధైర్యంగా సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేయడం గ్రామంలో విశేష చర్చగా మారింది. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన నాతి భావన భర్త రచ్చ నవీన్ చిన్నతనం నుండి విద్య, పర్యావరణం, మహిళల విద్య, యువత అభివృద్ధి పై ఆసక్తి చూపుతూ గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన ఆమె త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వెంపటి గ్రామం నుండి తనకు ఓటు హక్కు వచ్చిన వెంటనే వార్డు మెంబర్ కు తన నామినేషన్ పత్రాన్ని తన చంటి బిడ్డతో వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఓటు వేసే హక్కు వచ్చినా, నాయకత్వం తీసుకునే హక్కు కూడా మనకుందన్నారు. మార్పు కోసం ఎదురు చూడకుండా, మనమే మార్పుకు దారి చూపాలి" అని భావోద్వేగంతో చెప్పింది.గ్రామంలో తాను పోటీ చేసే వార్డులో అభివృద్ధి, పారదర్శక పాలన, తాగునీటి సమస్యలు, మహిళల స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఉద్యోగ అవకాశాల పెంపు వంటి అంశాలు తన లక్ష్యాలని ఆమె తెలిపారు.ఈ ఎన్నికల్లో యువత రాజకీయ రంగ ప్రవేశం చేయడం గ్రామ రాజకీయాల్లో కొత్త అధ్యాయం రాస్తుందనే అభిప్రాయం గ్రామ ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# అక్కిరాజు వెంకట్రావు మృతి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు

రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య

కోదాడ టౌన్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి):

కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు మాజీ వ్యాయామ ఉపాధ్యాయుడు అక్కిరాజు వెంకట్రావు మృతి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు అని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం హైదరాబాదులో అక్కిరాజు వెంకట్రావు పార్థివదేహానికి సంఘ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా భవన నిర్మాణం తో పాటు సంఘ అభివృద్ధికి ఆయన విశేష సేవలు చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించారు. కోదాడలో ఎక్కడ క్రీడలు జరిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన సొంత ఖర్చులతో క్రీడా సామాగ్రిని అందించేవారని ఆయన మృతి తమను ఎంతో కలచి వేసిందని అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు.అదేవిధంగా కోదాడ సంఘ కార్యాలయంలోనూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, రంగారావు, పట్టాభి రెడ్డి, విద్యాసాగర్, పందిరి రఘు వరప్రసాద్, భ్రమరాంబ, మల్లంపల్లి వెంకటేశ్వరరావు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థలలో పోటీకి బిజె పి సిద్ధం

## మండల పార్టీ అధ్యక్షుడు నరి నాయక్




**పాలకవీడు, నవంబర్ 29(ప్రజా జ్యోతి):**

భారతీయ జనతా పార్టీ పాలకవీడు మండల శాఖ శనివారం రోజు స్థానిక మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆఫీసులో మండల పార్టీ అధ్యక్షులు రామావత్ నరి నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. 17 తారీఖున జరిగే సర్పంచ్ వార్డ్ మెంబర్ ఎన్నికల్లో పోటీ చేసే విధంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఎన్. రామ్ చందర్ రావు పిలుపుమేరకు, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చెల్లా శ్రీలత రెడ్డి ఆదేశానుసారం పాలకీడు మండలం కేంద్రంలోని అన్ని గ్రామపంచాయతీ సర్పంచులకు, వార్డు మెంబర్లకు అభ్యర్థులను పోటీ చేసే విధంగా సమావేశం నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు రావడంలో బిజెపి సర్పంచులు కీలక పాత్ర పోషిస్తారుని కేంద్రం నుండి వచ్చే అన్ని సంక్షేమ పథకాల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందే విధంగా కృషి చేస్తారని ఈ సమావేశంలో చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పి ఎ సి ఎస్ డైరెక్టర్ కాటూరి శేషగిరిరావు, మండల ప్రధాన కార్యదర్శి మంద చిన్న లాజర్, గిరిజన మోర్చా నాయకులు మాలోతు లక్ష్మణ్ నాయక్ దళిత మోర్చా మాజీ అధ్యక్షులు లంజపల్లి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు బెజ్జం సైదులు సైదులు నాయక్, వద్యా బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల నామినేషన్ల వద్ద బందోబస్తు పరిశీలించిన ఎస్సై క్రాంతి కుమార్

**తుంగతుర్తి, నవంబర్ 29,(ప్రజా జ్యోతి):**

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు కొనసాగుతున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం నెలకొనేలా పోలీసులు కఠిన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో తుంగతుర్తి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో పంచాయతీ కార్యాలయం వద్ద జరుగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై క్రాంతి కుమార్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని తెలిపారు. అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు, ఓటర్లు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు.సమయానుసారం పోలీసులు పహారా నిర్వహిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియను శాంతియుతంగా పూర్తిచేయడంలో అందరూ సహకరించాలని ఆయన కోరారు.




# పట్టణంలో దీక్ష దివాష్ నిర్వహించిన బిఆర్ఎస్

### ఉద్యమ స్ఫూర్తిని చాటిన బిఆర్ఎస్ శ్రేణులు

### అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన నాయకులు

**నాగార్జునసాగర్ నవంబర్ 29 ప్రజా జ్యోతి**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమం,నవంబర్ 29 కావడంతో ఆ పార్టీ నాయకులు శనివారం నాగార్జునసాగర్ పైలన్ అమరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు దీక్ష దివాస్ ను ఘనంగా నిర్వహించారు.అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ,ఆ తరువాత తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి గుర్తు చేసుకున్నారు,తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా మలిదశ ఉద్యమకారులు మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి మాట్లాడుతూ,2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన దీక్ష ఫలితంగానే కేంద్రం దిగివచ్చి తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ దీక్షా దివస్ ఒక మైలురాయి అని కొనియాడారు ,కేసీఆర్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించారని,భవిష్యత్తులో కూడా రాష్ట్ర హక్కుల పరిరక్షణకు బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివనాగులు,సయ్యద్ గౌస్,సయ్యద్ మక్బుద్,మునావత్ లక్ష్మణ్ నాయక్ ,చంద్రమౌళి నాయక్,నకిరేకల్ సైదులు,ఎల్ దేశనాయక్,కాంపల్లి రామస్వామి,దాసరి హనుమంతు,పల్లవోలు శ్రీను,మంద శాంత,ఎం ఎంకోజి,సిరికొండ మధు,షేక్ రఫీ,షేక్ షరీఫ్,షేక్ నజీర్,షేక్ గని,పి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# నార్కట్ పల్లి మండలంలో సర్పంచ్ నామినేషన్ హెూరాహెూరి



**నార్కట్ పల్లి, నవంబర్ 29( ప్రజా జ్యోతి ):**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మేజర్ గ్రామపంచాయతీ నార్కట్ పల్లి శనివారం ఆఖరి రోజు కావడంతో నామినేషన్ ఉత్సవంగా జరిగాయి. నామినేషన్ సమర్పణ చివరి రోజు వరకు ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, సిపిఐఎం మరియు స్వతంత్ర అభ్యర్థుల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. మండల కేంద్రంలో ఉదయం నుంచి అభ్యర్థులు, మద్దతుదారులు, పార్టీ నాయకులు హాజరుతో నామినేషన్ల కేంద్రాలు సందడి వాతావరణాన్ని సంతరించుకున్నాయి. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మొదట నన్ను ప్రకటించినదని అభ్యర్థి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ( మాజీ సర్పంచ్ ) నామినేషన్ వేశారు. అదేవిధంగా మేజర్ గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జేరిపోతుల భరత్ గౌడ్, తన పార్టీ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన వేశారు. ఈ రెండు వర్గాల మధ్య ఎవరు గెలుస్తారో వేసి చూడాల్సిందే. ఇంతకుముందు జేరిపోతుల భరత్ భారీ ర్యాలీ తీసి. బాణాసంచా పేల్చి గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యకర్తలతో భారీగా నామినేషన్ వేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం : కే ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఫౌండేషన్ సిద్ధం



**చౌటుప్పల్ నవంబర్ 29 ( ప్రజా జ్యోతి ):**

క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని కే ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు. శనివారం ఎల్లంబావిలో కేవైపిఎల్ ప్రీమియర్ లీగ్%-%3 క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. అంత ముందుకు టోర్నమెంట్ ప్రారంభానికి వచ్చిన కేఎల్వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ను టోర్నమెంట్ నిర్వాహకులు స్వాగతం పలికి శాలవ తో సత్కరించారు. అనంతరం భాస్కర్ టాస్ వేసి ఆటలను ప్రారంభించారు. చదువుతోపాటు చిన్నతనం నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమని, వాటిని పట్టించుకోకుండా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని ఆయన క్రీడాకారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్నా అవకాశాల కొరత ఉండే విషయాన్ని గుర్తుచేసిన భాస్కర్, అలాంటి ప్రతిభను వెలికితీయడానికి ఫౌండేషన్ ముందుంటుందని తెలిపారు. గ్రామాల్లో క్రీడా మైదానాల అభివృద్ధి, అవసరమైన సామగ్రి, ఆటగాళ్లకు శిక్షణ వంటి కార్యక్రమాలకు ఫౌండేషన్ తరపున సబ్సిడీలు మరియు ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. క్రీడల ద్వారా యువత ఆరోగ్యంగా ఎదగడంతో పాటు వ్యసనాలకు దూరంగా ఉండగలరన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు కైరం కొండ అశోక్, అల్మాస్ పేట గౌతమ్, నారని భాస్కర్, విజయ్ చారి, కంది రవికాంత్ రెడ్డి, గట్టు సాయి, నాగుల మహేష్, పిల్లలమర్రి సాయి తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల వేధింపుల వల్లే దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి

### రాజేష్ మృతి పై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలి

### జిల్లా కలెక్టర్ ఎస్పీ రాజేష్ కుటుంబాన్ని పరామర్శించాలి

### రాజేష్ కుటుంబానికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు డిమాండ్

**కోదాడ టౌన్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి):**

కోదాడ,చిలుకూరు పోలీసుల వేధింపుల వల్ల మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి పై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. శనివారం కోదాడ గాంధీ నగర్ లోని కర్ల రాజేష్ తల్లి,తమ్ముడిని కేవీపీఎస్ సూర్యాపేట జిల్లా కమిటీ బృందంతో కలిసి ఆయన పరామర్శించి మృతికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు,రాజేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ లో అక్రమాలు జరిగాయనే పేరుతో రాజేష్ పై కేసు నమోదు చేయకుండా నాలుగు రోజులు విచారణ పేరుతో చిలుకూరు కోదాడ పోలీసులు వేధింపులకు గురి చేశారని చెప్పారు రిమాండ్ చేయకముందే అనారోగ్యంతో బాధపడుతున్న రాజేష్ కు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోవడంతో మృతి చెందారని, తల్లి నేను నా కొడుకు కు వైద్యం చేపించుకుంటాను నాకు నా కొడుకును ఇవ్వండి అన్నప్పటికీ పోలీసులు వదిలిపెట్టలేదని రాజేష్ తల్లి లలిత చెప్పారన్నారు రాజేష్ మృతికి పోలీసులే బాధ్యత వహించాలని అన్నారు. రాజేష్ పై ఎఫ్ఐఆర్ చేయకుండా, రాత్రిపూట ఇంటికి పంపకుండా స్టేషన్ లోనే ఉంచి నాలుగు రోజులు ఎలా విచారణ చేశారని ప్రశ్నించారు. విచారణ సమయంలో రాజేష్ ని కలవడానికి తల్లి వెళ్లిన సందర్భంలో కనీసం మాట్లాడకుండా చేశారని తెలిపారు. రాజేష్ పై మోపబడ్డ కేసుకు సంబంధించిన డబ్బులు పోలీసులు రికవరీ చేసి కూడా అతని తీవ్ర ఇబ్బందులు గురిచేసారని దాని మూలంగానే రాజేష్ ఆరోగ్యం దెబ్బతిని చనిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. పోలీస్ కేసు మోపబడి పోలీసుల విచారణను ఎదుర్కొన్న రాజేష్ జైల్లో నుండి హాస్పిటల్ కి వెళ్లి మృతి చెందితే కనీసం ప్రభుత్వ అధికారులు ఆ కుటుంబాన్ని పరామర్శించకపోవడం దుర్మార్గమన్నారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ బాధిత కుటుంబాన్ని పరామర్శించాలన్నారు రాజేష్ కుటుంబానికి ప్రభుత్వం నుండి కోదాడ రూరల్ లో 5ఎకరాల భూమి ఇవ్వాలని ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన తల్లి లలితకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు రాజేష్ కుటుంబానికి 25లక్షల రూ.లు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని పోలీసులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తో పాటు హత్యానేరం కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఆ పోలీసులను సస్పెండ్ చేయాలని అన్నారు గతంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో మరియమ్మ లాకప్ డెత్ అయిందని, షాద్ నగర్ లో పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించాలని పోలీసుల మొత్తం వ్యవహారం పై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు రావలసిన సహకారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రాజేష్ మరణానికి కోదాడ చిలుకూరు పోలీసులే కారణమంటూ దళిత సంఘాలు ఆందోళన చేసిన ఫలితంగా ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజేష్ మృతిలో అడుగడుగున పోలీసుల యొక్క వైఫల్యం కొట్టొచ్చినట్టుగా కనబడుతుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని హాస్పిటల్లో చెకప్ చేయించకుండా రిమాండ్ చేయడం జైలుకు తీసుకెళ్లాక ఆరోగ్యం బాగాలేదని పేరుతో హుజూర్నగర్,సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్లో మరియు హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స అందించడం వంటి పరిణామాలు చూస్తే పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందన్నారు. దళితుల పట్ల ప్రభుత్వ అధికారులకు,పోలీసులకు చిన్న చూపు తగదని అన్నారు. ఇప్పటికైనా రాజేష్ మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి జిల్లా ఉపాధ్యక్షురాలు పిండిగ నాగమణి జిల్లా నాయకులు జంగపల్లి శ్రీను,సాయి కుమార్,బాను,గణేష్, పాటల గోపి తదితరులు పాల్గొన్నారు







# విద్యుత్ షాకుతో పాడి ఆవు మృతి



**వలిగొండ నవంబర్ 29(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని దాసిరెడ్డిగూడెంలో రైతు రావుల భూపాల్ రెడ్డికి చెందిన పాడి ఆవు తన వ్యవసాయ బావివద్ద గడ్డి మేస్తుండగా ప్రమాద వశాత్తూ అక్కడే ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వైర్లకు తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందింది.ఆవు సుమారుగా 1 లక్ష రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. రైతు భూపాల్ రెడ్డి ను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పలువురు గ్రామస్థులు కోరారు.

# సర్పంచ్ ల ఎన్నికలలో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 29, (ప్రజాజ్యోతి) : నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేసే సిపిఎం అభ్యర్థులనే గ్రామ సర్పంచులుగా గెలిపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది. దొంతగోని పెద్దులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎండి జహంగీర్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాచకొండ ఎత్తిపోతల పథకం కోసం, ఈ ప్రాంత ప్రజల తాగు సాగునీటి ప్రాజెక్టుల కోసం ఉద్యమాలు చేసిందన్నారు. నిరంతరం ప్రజల సమస్యల మీద ఉద్యమాలు చేస్తూ పరిష్కరించిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉన్నదన్నారు. అందుకే అన్ని గ్రామాలలో సిపిఎం పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని తెలిపారు. ప్రజలు సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని జహంగీర్ కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి. శ్రీనివాస చారి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు దోనూరు నర్సిరెడ్డి, సీనియర్ నాయకుడు సుర్కంటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నరసింహ, పిట్ట రాములు, మండల కమిటీ సభ్యులు కర్తాల భిక్షం, గుండు జంగయ్య, బత్తుల వెంకటేశం, కేశిరెడ్డి జయమ్మ, కుకుడాల మంగమ్మ, చాడ నరసింహ, శివ శెట్టి లాలయ్య, దౌల జంగయ్య, గుంటూరు సుదర్శన చారి, నాయకులు గంగాదేవి బిక్షపతి, గుండు లింగస్వామి, ఉడత గాలయ్య, కుక్కల అంజయ్య, దోనూరు బుచ్చిరెడ్డి, బొడ్డుపల్లి లాలయ్య, ఆరుట్ల రాజు, కొమ్ము మల్లేష్, బొమ్మ గోని శంకరయ్య, డోడ సత్తిరెడ్డి, కడ్తాల లక్ష్మయ్య, దోనూరు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవే లక్ష్యంగా బరిలో కొరటూరి బిక్షపతి



**ఆలేరు నవంబర్ 29 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొరటూరి బిక్షపతి అన్నారు. శనివారం స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజల సమస్యలను దగ్గరుండి పరిష్కరించడం, పారదర్శక పాలనను నెలకొల్పడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల నమ్మకం, ఆశీస్సులత నే ఎన్నికల బరిలోకి దిగుతున్నానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసే నిబద్ధత తనదేనని బిక్షపతి పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి అన్ని విధాలుగా కృషి కృషి చేస్తారని పేర్కొన్నారు. అందరి సహకారం కావాలని అయన గ్రామ ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో వీరాచారి కాటమయ్య కాళ్ల మల్లేశం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ శరాజిపేట సర్పంచ్ అభ్యర్థి మధు

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆలేరు నవంబర్ 29 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శరాజుపేట కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కాంతి మధు నామినేషన్ వేయడానికి శనివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ర్యాలీలో పాల్గొని ప్రతి ఒక్కర్ని మధుని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి ఓటు వేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీపీ అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్టయ్య, ఉపేందర్ ,శివశంకర్, అనిల్ ,లాల్ ప్రసాద్, ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కోసం చదువుకున్న యువతకి అవకాశం ఇవ్వండి

**మునగాల నవంబర్ 29 (ప్రజాజ్యోతి): -**



మునగాల మండలం నారాయణగూడెం గ్రామానికి చెందిన మిట్టగనుపుల రవికుమార్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ గూడెం గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే స్పష్టమైన దృష్టి, నిజాయితీ, సేవాభావం అవసరం. గ్రామ ప్రజలు తక్షణ ప్రయోజనాల కోసం మద్యం, డబ్బులు వంటి వాటిని ఆశ్రయించకుండా, చదువుకున్న యువతకి నాయకత్వం ఇచ్చి గ్రామ భవిష్యత్తును సక్రమ దిశలో నడిపించాలి. నేను కూడా యువకుడిగా, చదువుకున్న వాడిగా, గ్రామానికి బాధ్యతాయుతమైన సేవ అందించాలనే సంకల్పంతో ఎన్నికలకు వస్తున్నాను" అని అన్నారు.

# కృష్ణమ్మ ఒడిలో లాంచీ ప్రయాణం

## పర్యాటకులకు అద్భుతమైన ప్రకృతి అనుభూతి

## అద్భుత నల్లమల అడవుల అందాలను తిలకించే అరుదైన అవకాశం

## నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం లాంచీ ని ప్రారంభించిన తెలంగాణ టూరిజం వాటర్ ఫీడ్ జనరల్ మేనేజర్ మానవి

**నాగార్జునసాగర్ నవంబర్ 29 ప్రజా జ్యోతి**



పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్న నాగార్జునసాగర్-శ్రీశైలం



లాంచీ ప్రయాణం శనివారం ఘనంగా ప్రారంభమైంది కృష్ణానదిలో పారుతున్న లోతైన నల్లమల అటవీ ప్రాంతం లో కొనసాగి జలయాత్ర



లాంచీ ను తెలంగాణ టూరిజం వాటర్ ఫీడ్ జనరల్ మేనేజర్ మానవి,ప్రారంభించారు,ఈ ప్రారంభోత్సవ నాగార్జునసాగర్ లాంచీ యూనిట్ మేనేజర్ హరి,పాల్గొన్నారు,ఈ సందర్భంగా జీఎం మానవి మాట్లాడుతూ,లాంచి ప్రయాణం పర్యాటక రంగానికి,ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఊతమిస్తుందని పేర్కొన్నారు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పర్యాటక ప్రాంతాలను కలుపుతూ సాగే ఈ ప్రయాణం,ఉభయ రాష్ట్రాల ప్రజలకు మరపురాని జ్ఞాపకంగా నిలుస్తుందిపర్యాటకులు తప్పనిసరిగా ఈ లాంచీ ప్రయాణం ద్వారా ప్రకృతి అందాలను ఆస్వాదించాలి,భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాముఅని ఆమె తెలిపారు.లాంచీ ప్రయాణంతో శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవాలనుకునే భక్తులకు,ఈ ప్రయాణం ఒక మరుపురాని అనుభూతిగా నిలుస్తుంది,అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ లాంచీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణా నదిపై పర్యాటకుల పరవశం

కృష్ణమ్మ ఒడిలో ఆరు గంటల పాటు సాగే ప్రయాణం పర్యాటకులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తుంది సాగర్ నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రయాణంలో కృష్ణానదికి ఇరువైపులా విస్తరించి ఉన్న దట్టమైన నల్లమల అడవుల పచ్చదనం కనువిందు చేస్తుంది,లాంచీ బోటులో ప్రయాణిస్తున్న పర్యాటకులు నదీ లోయల సుందర దృశ్యాలను,సహజ సిద్ధమైన కొండ ప్రాంతాలను వీక్షించవచ్చు,ఇది కేవలం ప్రయాణం మాత్రమే కాదు,నదీ తీర జీవనాన్ని,ప్రకృతి అందాలను దగ్గరగా చూసే ఒక అరుదైన అవకాశం,?

**లాంచీ ప్రయాణికుల ధరలు**

**పర్యాటకశాఖ విధించిన ధరలు**

**వన్ వే పెద్దలకు 2000 రూపాయలు**

,పిల్లలకు1600 రూపాయలు(5 నుండి10 సంవత్సరంలు),సాగర్ నుండి లాంచీలో శ్రీశైలం వెళ్లి తిరిగి అదే లాంచీలో మరుసటి రోజు సాగర్ రావడానికి పెద్దలకు 3250 రూపాయలు పిల్లలకు 2600



రూపాయలు గా టికెట్లను కేటాయించారు,లాంచీ ప్రయాణంలో



మధ్యాహ్నం భోజనం సౌకర్యము లాంచీలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఆన్లైన్ టికెట్ల కోసం డబ్ల్యూ డబ్ల్యు డబ్ల్యు టి జి టి డి సి.ఇన్ వెబ్ సైట్లో బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.మరిన్ని వివరాలకు హైదరాబాద్ లోని బషీర్ బాగ్ సెంట్రల్ రిజర్వేషన్ సెంటర్ :9848540371,9848125720,మరియు నాగార్జునసాగర్ లాంచీ యూనిట్ :7997951023 ఫోను నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.



# పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**వలిగొండ నవంబర్ 29(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని డీఆర్డీఓ పిడి నాగిరెడ్డి అన్నారు.శనివారం మండలకేంద్రంలోను రైతు వేదికలో స్టేజి 1 ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగనున్న పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, నియమావళి ప్రకారం పటిష్టంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రతి అధికారి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు.

**నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ**

మండలంలో రెండవ విడత నిర్వహించనున్న పంచాయతీ ఎన్నికలకు మండలంలోని 37 గ్రామ పంచాయతీలకు గాని 11 క్లస్టర్ లుగా ఏర్పాటు చేశారు.ఆ క్లస్టర్ పరిధిలోని గ్రామాల



సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు క్లస్టర్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. అధికారులకు నామినేషన్ల సామాగ్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, ఎస్సై యుగంధర్, ఎంపిఓ అర్జుమన బాను, సూపరిండెంట్ నిరంజన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్లకు అభ్యర్థులతో ఇద్దరికి మాత్రమే అనుమతి- ఎస్ఐ భాస్కర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు నవంబర్ 30, 2025న నిర్వహించబడుతున్న నేపథ్యంలో, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అభ్యర్థులు కచ్చితంగా నియమాలు పాటించాలని స్థానిక ఎస్ఐ భాస్కర్ రెడ్డి సూచించారు. సర్పంచ్, వార్డ్ మెంబర్ పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయానికి వెళ్లే సమయంలో, అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరు వ్యక్తులు మాత్రమే వెళ్లడానికి



అనుమతి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. అనవసర గుంపులు, ఎక్కువ సంఖ్యలో అనుచరులతో వచ్చుట వల్ల ఎన్నికల ప్రక్రియలో అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నామినేషన్ కార్యక్రమం ప్రశాంతంగా, అడ్డంకులేమీ లేకుండా జరిగేందుకు ఈ నిబంధన చాలా ముఖ్యమని, ఎవరైనా ఈ నియమాన్ని ఉల్లంఘించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలు, అభ్యర్థులు పోలీసులతో సహకరించాలని, క్రమశిక్షణతో వ్యవహరించాలని స్థానిక ఎస్ఐ భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. అభ్యర్థులు తమ అనుచరులకు కూడా ఈ నియమాలను తెలియజేసి, అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

# నామినేషన్లకు అభ్యర్థులతో ఇద్దరికి మాత్రమే అనుమతి- ఎస్ఐ గోపాల్ రెడ్డి

**కోదాడ రూరల్, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు నిర్వహించబడుతున్న నేపథ్యంలో, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అభ్యర్థులు కచ్చితంగా నియమాలు పాటించాలని స్థానిక ఎస్ఐ గోపాల్ రెడ్డి సూచించారు. సర్పంచ్, వార్డ్ మెంబర్ పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయానికి వెళ్లే సమయంలో, అభ్యర్థితో పాటు కేవలం



ఇద్దరు వ్యక్తులు మాత్రమే వెళ్లడానికి అనుమతి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. అనవసర గుంపులు, ఎక్కువ సంఖ్యలో అనుచరులతో వచ్చుట వల్ల ఎన్నికల ప్రక్రియలో అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నామినేషన్ కార్యక్రమం ప్రశాంతంగా, అడ్డంకులేమీ లేకుండా జరిగేందుకు ఈ నిబంధన చాలా ముఖ్యమని, ఎవరైనా ఈ నియమాన్ని ఉల్లంఘించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలు, అభ్యర్థులు పోలీసులతో సహకరించాలని, క్రమశిక్షణతో వ్యవహరించాలని స్థానిక ఎస్ఐ గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. అభ్యర్థులు తమ అనుచరులకు కూడా ఈ నియమాలను తెలియజేసి, అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

# పర్యాటక గ్రామంకు బస్సుల కొరత – ఆర్టీసీ ఎండీకి వినతిపత్రం

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**

పర్యాటక గ్రామంకు అదనపు బస్సులు, అలాగే సబర్బన్ బస్సుల సౌకర్యం కల్పించాలని కోరుతూ పురపాలక కేంద్ర కాంగ్రెస్ నాయకులు శనివారం హైదరాబాద్‌లో ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పర్యాటక గ్రామంగా పేరుగాంచిన పోచంపల్లికి తగిన సంఖ్యలో బస్సులు లేకపోవడంతో పర్యాటకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే అదనపు బస్సులను కేటాయించి, పోచంపల్లికి అవసరమైన రవాణా సౌకర్యాలు కల్పించాలని వారు వినతి పత్రంలో కోరారు. దీనికి స్పందించిన ఎండీ వై. నాగిరెడ్డి, అదనపు బస్సులు మరియు అవసరమైన సౌకర్యాలను కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తడక రమేష్, బిజిలి కుమార్, సీత కృష్ణ, భారత గిరి వాసు, తడక విష్ణుదాస్, కడవేరు వెంకటేశం, పెండం పాండు రంగం, గుండు ఉప్పలయ్య, సీత జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ గా పారదర్శక పాలన అందిస్తా : కొత్త శిరీష



**చౌటుప్పల్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి)**

దేవలమ్మ నాగారం సర్పంచ్ అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను కొత్త శిరీష ధనరాజ్ కోరారు. శనివారం విలేకర్ల సమావేశం లో ఆమె మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, కాలువల నిర్మాణం, వీధి దీపాలు, పరిశుభ్రత వంటి మౌలిక వసతులను మెరుగుపరచేందుకు కట్టుబడి పనిచేస్తానని చెప్పారు. ప్రజలు తమ ఓటుతో ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు మరింత శ్రమిస్తానని శిరీష వెల్లడించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడంలో పారదర్శక పాలనను అమలు చేస్తానని ఆమె తెలిపారు.

# జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 29(ప్రజాజ్యోతి):అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళ,శిశు,దివ్యాంగుల,వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహా రావు అధ్యక్షతన శనివారం నాడు సూర్యాపేట జిల్లాలో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు.జిల్లా సంక్షేమ అధికారి నరసింహా రావు ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ దివ్యాంగులు క్రీడల ఆటలు ఆడుతూ స్పోర్ట్స్ ద్వారా దివ్యాంగులలో మానసిక ఉల్లాసం,మనోధైర్యం కలుగుతుందన్నారు,అనంతరం జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించారు.దివ్యాంగులు క్యారం బోర్డ్,



చెస్, పరుగుపందెం,షార్ట్ పుట్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి డిసెంబర్ 3న జరిగే జిల్లా స్థాయి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వెంకట రమణ,డి.ఈ.వో అశోక్,జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి,సిడీపీవో , సూపర్ వైజర్స్,కార్యాలయ సిబ్బంది,దివ్యాంగుల సంఘాల అధ్యక్షులు,నాయకులు,అపూర్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పొరపాట్లు లేకుండా విధులు నిర్వహించాలి

## ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**

గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎలాంటి పొరపాటులకు తావివ్వకుండా విధులు నిర్వర్తించాలని గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి రవి నాయక్ అన్నారు.సూర్యాపేట జిల్లాకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన ఆయన శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా వ్యయ పరిశీలకులు హుస్సేన్ తో కలిసి గ్రామపంచాయతీ ఎన్నికలపై ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, ఎక్స్పెండిచర్ బృందాలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ రవి నాయక్ మాట్లాడుతూ ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి విధులు కేటాయించిన సిబ్బంది ఎన్నికల కమిషన్ రూల్స్ పాటిస్తూ బాధ్యతయుతంగా ఖచ్చితమైన సమాచారాన్ని మాత్రమే ఇవ్వాలని అన్నారు.సహాయక వ్యయ పరిశీలకులు ఎన్నికలలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని,ఏ రోజు నివేదికలు ఆ రోజే పంపించాలని,నివేదికలలో ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితంగా ఉండాలని చెప్పారు.ఎన్నికల నివేదికల సమర్పణ ఎన్నికల విధుల నిర్వహణలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని అన్నారు.అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు మండలానికి ఒక బృందం చొప్పున ఉండాలని పేర్కొన్నారు.సమావేశాలు,మీటింగ్ లలో పిఎస్ సిస్టంతో సహా అన్ని అంశాలను పరిశీలించాలని అన్నారు. ప్రతిది వీడియోగ్రఫీ చేయించాలని అన్నారు.ఎఫ్ఎస్ టి,ఎస్ఎస్ టి బృందాలు తనిఖీల సందర్భంగా పదివేల రూపాయలకు మించి ఆర్టికల్స్ తీసుకువెళ్తున్న, 50 వేలకు నుంచి నగదును తీసుకువెళ్లే వారి వాహనాలను సీజ్ చేయాలని తెలిపారు. సీజ్ అనంతరము సీజ్ చేసినట్లుగా ఎంపీడీవో కార్యాలయంతో పాటు మరొక కాపీని సీజ్ కాబడిన వారికి అప్పగించాలన్నారు.ఎలాంటి తప్పులు దొర్లకుండ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, డిపిఓ యాదగిరి, డిఆర్డిఏ పిడి వివి.అప్పారావు,డిసిఓ ప్రవీణ్ కుమార్, జిల్లా ఫారెస్ట్ అధికారి సతీష్, జోనల్ ఆఫీసర్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 29 (ప్రజాజ్యోతి):నామినేషన్ ప్రక్రియ సజావుగా ఎలాంటి పొరపాట్లు లేకుండా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.నాగారం మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రాన్ని,తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని గ్రామపంచాయతీ ఎలక్షన్ నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కె.నరసింహతో కలిసి సందర్శించి మొదట విడత ఎన్నికలు జరుగు పంచాయతీలలో చివరి రోజు నామినేషన్ ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల నిబంధనల మేరకు నామినేషన్స్ వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు భీమ్ సింగ్, లాజర్,తహసీల్దార్లు హరి కిషోర్ శర్మ, హరిప్రసాద్, ఆర్ఐ బాబా తదితరులు పాల్గొన్నారు.

## సీతవానిగూడెంలో హెల్త్ క్యాంపు

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలోని 8వ వార్డుకు చెందిన సీతవానిగూడెంలో శనివారం కాంగ్రెస్ జిల్లా నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కామినేని హాస్పిటల్ వైద్య బృందం ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. స్థానికులకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలను అందించేందుకు వైద్యులు వివిధ పరీక్షలు నిర్వహించారు. మహిళలు, వృద్ధులు, యువత సహా గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా కొట్టం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ఇలాంటి క్యాంపులు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.



### వాహనాల తనిఖీలో గుండాల పోలీసులు

**- వాహనాల తనిఖీ ముమ్మరం చేసిన గుండాల ఎస్సై తేజం రెడ్డి**

**- ఎన్నికల కోడ్ దృష్ట్యా వెహికల్ చెకింగ్**

గుండాల, నవంబర్ 29(ప్రజా జ్యోతి):

ఉమ్మడి వరంగల్ %-% ఉమ్మడి నల్లగొండ జిల్లాల సరిహద్దు ప్రాంతమైన గుండాల మండల శివారులో ఎన్నికల కట్టడి అమలులో భాగంగా గుండాల ఎస్సై తేజం రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రతి వాహనాన్ని ఆపి పూర్తి తనిఖీ చేసి అవసరమైన సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వెంకన్న, ప్రశాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ఈ తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.



## లక్ష్మీ నరసింహ స్వామి స్వామివారి సేవలో కుటుంబ సమేతంగా పాల్గొన్న ఆలయ ఈవో..

యాదగిరిగుట్ట నవంబర్ 29(ప్రజా జ్యోతి):శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వామివారి సేవలో పాల్గొన్న ఆలయ ఈవో వెంకట్రావు కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారి వెండి మొక్కు జోడు సేవలో పాల్గొనియునారు మరియు శ్రీ పర్వతవర్ధి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రదోక్ష వేళలో అష్టోత్తర శతనామార్చన కైంకర్యములు నిర్వహించియున్నారు.



## నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఏకగ్రీవంగా ఎన్నిక

గుండాల, నవంబర్ 29 (ప్రజా జ్యోతి):

సీతారాంపురం గ్రామంలో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో బోరం వెంకట్ రెడ్డిను గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, గుండాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో సీతారాంపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, వార్డు సభ్యులను అధిక మెజారిటీతో గెలిపించాలి. నాయకులు అందరూ ఐక్యతతో పనిచేస్తే గ్రామానికి మంచి పేరు తెస్తాం అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి కోల్కొండ యాదగిరి నూనేముంతల వెంకటేశ్వర్లు కాలి వెంకన్న పాల సంఘం చ మల్లిపెద్ది సోమిరెడ్డి మచ్చ మల్లారెడ్డి మల్లిపెద్ది సురేందర్ రెడ్డి మొగిలిపాక రామ్ నరసయ్య వలందాస్ ప్రభాకర్ కేమెడీ ఉపేందర్ మల్లెపాక నరేష్ మొగిలిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# కొండపై బ్యాటరీ వెహికల్స్ అందుబాటులో ఉండాలి- టెంపుల్ ఈవో.



యాదగిరిగుట్ట నవంబర్ 29(ప్రజా జ్యోతి)

:సెలవు దినాల్లో భక్తుల రద్దీ నేపథ్యంలో దర్శనార్థమై వచ్చే వృద్ధులు, దివ్యాంగ భక్తుల సౌకర్యార్థం బ్యాటరీ వెహికల్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని టెంపుల్ ఈవో వెంకట్రావు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శ్రీ లక్ష్మీనరసింహా స్వామివారి దేవస్థానం, యాదగిరిగుట్ట కొండపై శనివారము కార్యనిర్వహణాధికారి పర్యటించారు. భక్తుల, ఆలయ భద్రతకు సంబంధించిన కొండపైన, కొండక్రింద భక్తుల ఎంట్రీ పాయింట్ వద్ద ఏర్పాటు చేయబడుచున్న బ్యాగేజ్ స్క్రీనింగ్ మెషిన్ ల పనితీరును స్వయంగా పరిశీలించారు. లగేజ్ స్కానర్ మెటల్ డిటెక్టర్ భక్తుల రద్దీకి అనుగుణంగా సామర్థ్యాన్ని పెంచేందుకు అతి త్వరలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. సెక్యూరిటీ సిస్టం పగడ్బందిగా అమలయ్యేలా ఇంజనీరింగ్ , ఎస్ పి ఎఫ్ అధికారులకు పలు సూచనలు చేసారు.

# యాదగిరిగుట్టపై ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.



యాదగిరిగుట్ట నవంబర్ 29(ప్రజా జ్యోతి):ప్రసిద్ధ యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం సెలవు దినం కావడంతో యాదగిరిగుట్టకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు ఈ భక్తులను అలరించేందుకు టెంపుల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా అమృత కూచిపూడి డాన్స్ అకాడమీ (తరుణి) (అనంతపురం ఆంధ్రప్రదేశ్), హైదరాబాదుకు చెందిన శ్రీ నృత్యాలయ కూచిపూడి డాన్స్ అకాడమీ కనుకుంట్ల సౌందర్య నేతృత్వంలో ప్రదర్శించిన నృత్యం ప్రదర్శనలు భక్తులను అలరించాయి.



# పోలింగ్ స్టేషన్లు పరిశుభ్రంగా ఉంచాలి ఎస్సై పెద్దపంగు బాబు

మఠంపల్లి సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)




మఠంపల్లి మండల కేంద్రంలోని అన్ని పోలింగ్ స్టేషన్లో సందర్శించి ఎన్నికల ఏర్పాట్లకు కావలసిన అవసరాలను, పరిశుభ్రత ఉంచాలని మఠంపల్లి ఎస్సై ఈ బాబు తెలిపారు. అదేవిధంగా ఎన్నికల్లో పాల్గొన్న అభ్యర్థులకు ఎస్సై ముఖ్య సూచనలు చేశారు.ఎలక్షన్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమ నిబంధనలు పాటించడం తప్పనిసరి,ప్రభుత్వ వనరులు, వాహనాలు,ఉద్యోగులను ఎన్నికల పనుల కోసం ఉపయోగించడం నిషేధం,అధికారులపై ఒత్తిడి, బెదిరింపులు,డబ్బులు, గిఫ్టులు,మద్యం పంపిణీ పూర్తిగా నిషేధం,ఓటర్లను ప్రభావితం చేసే ఏ చర్య అయినా కఠిన క్రిమినల్ కేసులకు దారితీస్తుంది.అవసరమైతే డిస్క్వాలిఫికేషన్ కూడా వర్తిస్తుంది.ప్రచారం చేయడానికి ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరి,ర్యాలీలు,బైక్ ర్యాలీలు,మైక్ సెట్లు,సభలు అనుమతి లేకుండా జరిగితే 144 చట్టం %ు% ప్రత్యేక నిబంధనల కింద చర్యలు,సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చర్యలు ఫేక్ న్యూస్,తప్పుడు ప్రచారం,మత,కుల ద్వేషపూరిత పోస్టులు ప్రత్యర్థులపై అపప్రచారం,సైబర్ క్రైమ్ కేసులకు దారితీస్తుంది.బూత్ క్యాప్చరింగ్ ఓటర్ల తరలింపు నాన్‌బెయిలబుల్ నేరం,పోలింగ్ రోజు గొడవలు, గుంపులు,ఒత్తిడి ప్రయత్నాలపై తక్షణ చర్య,వీడియో పర్యవేక్షణ,ఇంటెలిజెన్స్ నిఘా కఠినంగా అమలులో ఉంటుంది.పోలింగ్ స్టేషన్ నుండి కనీసం100 మీటర్ల దూరం తప్పనిసరి,బ్యానర్లు, ఫ్లెక్సీలు, పార్టీ చిహ్నాలు చట్ట పరిమితిలో ఉండాలి.ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలు చేయడం నేరం పబ్లిక్ మీటింగ్స్,మైక్ ప్రకటనలు,సోషల్ మీడియా పోస్టులు,డిఫమేషన్ ఎన్నికల ఉల్లంఘన కేసులు వర్తిస్తాయి.ప్రచార ఖర్చుల రికార్డులు తప్పనిసరి,ప్రతి ఖర్చు రసీదు విడిగా ఉంచాలి.ఆడిట్ సమయంలో ఈ వివరాలు పూర్తిగా పరిశీలనకు వస్తాయి.గ్రామంలో శాంతి సభ్యత కాపాడాలి.గొడవలు,గుంపులు, బెదిరింపులు సహించము శాంతి భద్రతకు విఘాతం కలిగించే ఏ వ్యక్తిపైనా వెంటనే కఠిన చర్యలు తీసుకుంటాము అని ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి ప్రతి అభ్యర్థి,కార్యకర్త, పౌరుడు చట్టాన్ని గౌరవించాలని అనుమానాస్పద చర్యలు గమనించిన వెంటనే పోలీసులకు 8712686052 సమాచారం ఇవ్వండి అని ఎస్సై పెద్దపంగు బాబు తెలియజేశారు.

# సమసాత్మకంగా గ్రామంగా రఘునాథపాలెం ఉండకూడదు.. ఎస్సై పెద్దపంగు బాబు

మఠంపల్లి మండలం




రఘునాథపాలెం గ్రామంలో మఠంపల్లి ఎస్సై పెద్దపంగు బాబు ప్రజలు నాయకులు కార్యకర్తలు మహిళలు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు,ప్రజలకు గ్రామం బస్టాండ్ సెంటర్లోకి ఎన్నికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో అన్ని మతాల వారికి కొలువై ఉన్న సర్వమత సమ్మేళనం రఘునాథపాలెం గ్రామం అని హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే నినాదానికి రఘునాథపాలెం గ్రామం ప్రతీక ఎన్నికలు అనేవి సర్వసాధారణం గెలుపు ఓటమిలు మన జీవితంలో ప్రామాణికం కాదని అదేవిధంగా విజయానికి పొంగిపోవద్దు ఓటమికి కృంగిపోవద్దు అనే దృఢ సంకల్పంతో ఎన్నికల్లో పోటీ చేయాలి.ఎన్నికల్లో పోటీ చేసిన తర్వాత గెలుపు ఓటములు సహజం ఓడినవారు ఓటమిని భవిష్యత్తుకు స్ఫూర్తిగా తీసుకోవాలి.ఎన్నికల సమయంలో ఏదైనా నేరం చేసినట్లయితే కేసులు నమోదు చేస్తే అదే తరహాలో ప్రతి ఎన్నికలకు కూడా తీసుకెళ్లి మరల బైండోవర్ చేసే కార్యక్రమం జరుగుతదని,అల్లర్లు గొడవలు చేసినట్లయితే మీ గ్రామం సమస్యాత్మక గ్రామాల జాబితాలోకి మీ గ్రామం నమోదు అవుతుందని గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా గొడవలు జరిగిన ప్రమాదాలు జరిగిన వెంటనే 8712686052 నెంబర్ కు సమాచారం ఇవ్వగలరు అని ఎస్సై బాబు తెలిపారు.

# కర్నూలు ప్రమాదంపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి,

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో ముగ్గురికి అత్యవసర వైద్య సహాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతి చెందిన ఐదుగురు కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. కర్నూలు జిల్లా రోడ్డు ప్రమాదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరా తీశారు. కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఐదుగురు చనిపోవడం.. మృతుల్లో చిన్నారులు ఉండటంపై విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ప్రయాణికులు ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల భద్రతా ప్రమాణాలపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులకు మరోసారి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపై ప్రయాణికుల నిర్లక్ష్యానికి తావు లేకుండా పర్యవేక్షణ దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు.